## ప్లాట్ ఫాం పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

పుట్టపర్తి టౌన్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

ప్లాట్ ఫారం పనులు అత్యంత నాణ్యంగా చేపట్టాలని నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కాంట్రాక్టర్లకు సూచించారు. పుట్టపర్తి మున్సిపాలిటీలోని ఆర్టీసీ డిపో దగ్గర రూ.7 లక్షలతో మంజూరైన ప్లాట్ ఫాం పనులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసిపి పాలనలో పుట్టపర్తి మున్సిపాలిటీలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదన్నారు. కూటమి ప్రభుత్వం లో పుట్టపర్తి మున్సిపాలిటీ త్రాగు నీటి పరిష్కారానికి 130 కోట్లతో నిధులు మంజూరు అయ్యాయని ,త్వరలో టెండ్లరు పిలిచి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అంతే కాకుండా చిత్రావతి నది సుందరీకరణ పనులు చేపట్టి అత్యంత సుందర పట్టణంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేస్థామని అన్నారు. మున్సిపాలిటీకి అండర్ డ్రైనేజీ తీసుకొచ్చి పుట్టపర్తి లో పారిశుధ్య నిర్మూలనకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద, డీఈ నరసింహమూర్తి ,టీడీపీ పట్టణ కన్వీనర్ రామాంజినేయులు , రూరల్ కన్వీనర్ విజయ్ కుమార్, పుల్లప్ప, సుధాకర్, సామకోటి ఆదినారాయణ, నాగరాజు ,ఉమాపతి, కౌన్సిలర్ లక్ష్మీపతి , శ్రీనివాసులు, ప్రభాకర్, వెంకట రమణమ్మ, రామారావు, కృష్ణ ప్రసాద్, అంబులెన్స్ రమేష్, రాజా ,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు కల్పించి వలసలు ఆపండి



సమావేశంలో మాట్లాడుతున్న వేమయ్య యాదవ్

పుట్టపర్తి టౌన్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు కల్పించి వలసలు ఆపాలని, ఉపాధి హామీ పనిని వ్యవసాయానికి అనుసంధానం చేయరాదని శ్రీ సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని సాయి ఆరామం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బాలస్వామి అధ్యక్షతన జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వేమయ్య యాదవ్ మాట్లాడుతూ ఉపాధి హామీలో రాష్ట్ర మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసి అందులో వ్యవసాయ కార్మిక సంఘాల ప్రతినిధులను చేర్చాలన్నారు. మండల స్థాయిలో వ్యవసాయ కార్మిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలన్నారు. ఉపాధి హామీ పనులపై ప్రతి గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. గ్రామ సభలో పనులను ఎంపిక చేసి వాటిని బహిరంగంగా వెల్లడించాలన్నారు. ఉపాధి హామీ పనులలో సామాజిక తనిఖీలు పాదదర్శకంగా నిర్వహించాలన్నారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రదేశంలో ప్రమాదాల్లో మరణిస్తే 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలన్నారు. కుటుంబ జాబ్ కార్డు తో నిమిత్తం లేకుండా ప్రతి కార్మికునికి విధిగా జాబ్ కార్డు ఇవ్వాలన్నారు. ఏప్రిల్ 22, 23 చేపట్టిన పాదయాత్రను పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కేశవరెడ్డి , నియోజకవర్గం కార్యదర్శి ఆంజనేయులు ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు కుళ్లాయప్ప , జిల్లా కార్యదర్శి కదిరప్ప, రమణ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ డైరెక్టర్లకు సన్మాన కార్యక్రమం



సన్మానం చేస్తున్న దృశ్యం

అమరాపురం ఏప్రిల్ 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నూతనంగా మడకశిర మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుగా అమరాపురం మండలం నుండి ఎంపికైన అమరాపురం రత్న శ్రీ చంద్రశేఖర్ గుప్తా, గౌడనకుంట విరపాక్షప్పలను స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తమపై నమ్మకంతో పదవులను రైతులకు రైతు కూలీలకు న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గణేష్ మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, శివరుద్రప్ప, ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు జయకుమార్, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి అగ్రహారం నవీన్ కుమార్, మాజీ ఎంపీపీలు కృష్ణమూర్తి, రామిరెడ్డి, తమ్ముడేపల్లిపంచాయతీ కన్వీనర్ హనుమంతరాయ, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చంద్రశేఖర్ గుప్తా, మారుతి ప్రసాద్, దాదా పీర్, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు నాగరాజ్, యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మంజు తారక్ ,డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, కెంకెర తమ్మరాయప్ప, చెరువు సంఘం అధ్యక్షుడు గురు సిద్ధప్ప, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెన్నప్ప, ప్రభాకర్, సీతారాం, యువ నాయకుడు మంజు యాదవ్, పుల్లికుంట నాగరాజు, రాజు, ఎంపీటీసీ ఓంకార్ స్వామి, శివలింగప్ప, మాజీ సర్పంచ్ పాండురంగప్ప ,యంజారప్ప, మాజీ ఎంపిటిసి చంద్రప్ప, నిరంజన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మారెమ్మ దేవత ఉత్సవాలు

అగళి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



దేవిని అలంకరించిన దృశ్యం

మండల పరిధిలోని ఉల్లెకెరలో వెలిసిన పురాతన మారెమ్మదేవి ఉత్సవ వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. గత మూడు రోజులుగా దేవిపూజలు నిర్వహించారు. హోమాలు, అభిషేకాలు, ప్రత్యేకంగా స్వాములు,పండితులచే పూజలు చేయించారు. మహిళా భక్తులు మారెమ్మదేవతకు హారతులు పట్టారు. ఈజాతర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మహా మంగళహారతి అనంతరం పూజల్లో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.

## కన్నుల పండువగా అభయాంజినేయస్వామి నూతన రథోత్సవం

-మేళతాళాల నడుమ శాస్త్రోక్తంగా జరిగిన పూజా కార్యక్రమాలు

-పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు, కొనసాగిన అన్నప్రసాద వితరణ

ఉరవకొండ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



మండల పరిధిలోని బూదగవి గ్రామంలో వెలసిన అభయాంజినేయస్వామి నూతన రథోత్సవం స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం చైత్ర శుద్ధ దశమి సోమవారం సాయంత్రం కన్నుల పండువగా జరిగింది. ఈనెల 3వ తేదీ నుండి ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా ఉదయం మడుగుతేరు కార్యక్రమం జరుగగా సాయంత్రం రథోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించిన నూతన



అభయాంజినేయ స్వామి రథోత్సవం దృశ్యం

రథంలో అభయాంజినేయస్వామి ఉత్సవమూర్తిను కొలువుదీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మేళతాళాలు మంగళ వాయిద్యాల నడుమ భక్తులు రథాన్ని లాగారు. రథోత్సవం సందర్భంగా తెల్లవారుజామున ప్రాతఃకాల పూజ, గంగపూజ, అభిషేకం, రథ హోమం నిర్వహించారు. మధ్యాన్నం భక్తులకు పెద్దఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కొనసాగింది. ఉత్సవాల్లో భాగ ంగా మంగళవారం అభయాంజినేయస్వామి ఉత్సవ విగ్రహం ఊరేగింపు, లంకాదహన కార్యక్రమాలు జరుగనున్నాయి. రథోత్సవ కార్యక్రమంలో గ్రామం నుండే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## భూములిచ్చిన రైతులకు పెండింగ్‌లోవున్న పరిహారం చెల్లించండి

-చిన్నముష్టూరు-లత్తవరం మధ్య బీటీ రోడ్డును ఏర్పాటు చేయించండి -మంత్రి పయ్యావుల కేశవ్‌కు లత్తవరం మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప వినతి

ఉరవకొండ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను రైతులతో కలిసి సన్మానించిన లత్తవరం మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప

హంద్రీనీవా పిల్ల కాలువ నిర్మాణంలో భూమి కోల్పోయిన లత్తవరం గ్రామానికి చెందిన రైతులకు పెండింగ్ లోవున్న నష్టపరిహారాన్ని చెల్లించాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ను లత్తవరం గ్రామ మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప విన్నవించారు. హంద్రీనీవా కాలువ వెడల్పు పనుల పరిశీలన నిమిత్తం మంత్రి సోమవారం



మంత్రికు వివిధ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

లత్తవరం వద్దకు రాగా రైతులు, గ్రామ ప్రజలతో కలిసి ఈ మేరకు ఆయన వివిధ సమస్యలను తెలియజేసే వినతిపత్రం అందజేశారు. బోదపాటి గోవిందప్ప మాట్లాడుతూ హంద్రీనీవా కాలువ వెడల్పు చేయడంలో భాగంగా కాలువకు ఇరువైపులా ఉన్న సాగు భూమిని సర్వే చేయించి హద్దుల రాళ్ళు నాటించాలని కోరారు. కాలువ గట్ల మధ్యలోవున్న కరెంటు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లను పక్కన ఏర్పాటు చేయించాలని, లత్తవరం-రేణిమాకులపల్లి రస్తా కోసం హంద్రీనీవా కాలువపై బిడ్జీను త్వరితగతిన నిర్మించాలన్నారు. చిన్నముష్టూరు-లత్తవరం గ్రామాల మధ్య బీటీ రోడ్డు నిర్మించాలని మంత్రికు విన్నవించారు. కాగా హంద్రీనీవా పిల్ల కాలువ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం రెండు విడతల్లో పరిహారం మంజూరు చేసి రైతుల ఖాతాల్లో జమ చేయడంలో మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవను కొనియాడుతూ రైతులు ఆయన్ను శాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రెండు కుటుంబాల మధ్య జరిగిన గొడవ..

- హత్య కేసులో నిందితులను 48 గంటల్లో అరెస్టు..
- ఈ కేసులో నిష్పక్షపాతంగా వ్యవహరించిన పోలీసులు...
- పాపిరెడ్డి పల్లి గ్రామంలో కొనసాగుతున్న పోలీస్ పికెట్స్...

రామగిరి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

రామగిరి మండలంలో ఎలాంటి గొడవలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్న పోలీసులు, రామగిరి మండలంలోని పాపిరెడ్డి పల్లి గ్రామంలో ఎలాంటి గొడవలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు కొనసాగిస్తున్నట్లు పోలీసులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. గత వారంలో రెండు కుటుంబాల మధ్య జరిగిన గొడవ.. ఇందులో లింగమయ్య అనే వ్యక్తి (వైసీపీ కార్యకర్త )మృతి చెందారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ శ్రీమతి వి..రత్న ఐపీఎస్ గారు ఈ కేసును వేగవంతం చేయాలని ఆదేశించారు నిష్పక్షపాతంగా వ్యవహరించి ఈ హత్య కేసులో పోలీసులు సత్వరమే ముద్దాయిలను 48 గంటలలోపే అరెస్ట్ చేసి రిమాండకు పంపడం జరిగింది. అనంతరం పాపిరెడ్డి పల్లి గ్రామంతోపాటు రామగిరి మండలంలో ఎలాంటి గొడవలు జరగకుండా పూర్తిగా శాంతిభద్రతలు పర్యవేక్షించారు. జిల్లా ఎస్పీగారు, స్పెషల్ పార్టీ పోలీసులు, పికెట్స్ ఏర్పాటు చేయడంతో పాటు గ్రామస్తులతో మాట్లాడి ఎలాంటి సంఘటనలు పునరావతం కాకుండా పూర్తిగా శాంతిభద్రతలు అదుపులోకి తీసుకురావడం జరిగింది. మంగళవారం) పర్యటనలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాపిరెడ్డిపల్లి గ్రామంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించడానికి వస్తున్న సందర్భంగా ఎలాంటి సమస్యలు తలెత్తిన పోలీస్‌శాఖ పరంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందిని పోలీసులు హెచ్చరించారు. పాపిరెడ్డిపల్లి గ్రామం చిన్న గ్రామం ఇరుకైన రోడ్లు ఉండడంతో ఎక్కువ సంఖ్యల్లో ప్రజలు రావడానికి వీలుకాని పరిస్థితి దీన్ని దృష్టిలో ఉంచుకొని పార్టీ నాయకులు పోలీసు వారి సూచనలు మేరకు నడుచుకోవాలని, మాజీ ముఖ్యమంత్రితోపాటు నిర్దేశించిన నాయకులు మాత్రమే గ్రామ సందర్శన చేయవలసి ఉంటుందని విజ్ఞప్తి చేశారు. శాంతి భద్రతలకు ఏమాత్రం కూడా విఘాతం కలిగించరాదని అలా ఎవరైనా ప్రవర్తిస్తే పోలీస్ వారు చట్టపరంగా వ్యవహరిస్తారు. కావున ప్రతి ఒక్కరూ పోలీస్ నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు వారి విజ్ఞప్తిని ప్రతి ఒక్కరు గమనించి పోలీసులకు సహకరించాల్సి ఉంది.

## దేవాలయంలో ప్రత్యేక పూజలు

అగళి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



మాజీ ఎమ్మెల్సీ గుండుమల జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ, మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని జడ్పిటిసి ఉమేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు శంకరేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని ఆ దేవుని ఆశీస్సులు వారిపై ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, కన్వీనర్ కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి జయప్ప, మాజీ ఎంపిటిసి నరసింహయ్య, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకుమార్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ శివరాములు, నాయకులు రమేష్, డీలర్ రాజన్న, బసవరాజు, బూతరాజు, రవికుమార్, నారాయణప్ప, ఎంపిటిసి సురేష్, శ్రీధర్, టిపుడి రాజన్న, రామచంద్రప్ప, రాజు, నరసింహమూర్తి, సునీల్ రంగారెడ్డి, నందీష్, గిరీష్, శివకుమార్, కిష్టప్ప, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి.

పుట్టపర్తి రూరల్ మార్చి 07 ప్రభాత వార్త :

విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన సంఘటన పుట్టపర్తి మండల పరిధిలోని రాచువారి పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బంధువులు గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు, గ్రామానికి చెందిన నంబూరి ప్రసాద్ 46, గ్రామ సమీపంలో తన పొలంలో, కళింగరి ,దోస పంటలను సాగు చేస్తున్నాడు. రోజువారి పనిలో భాగంగా సోమవారం మధ్యాహ్నం నీటి తడులు అందించడానికి పొలం వద్దకు వెళ్లారు. విద్యుత్ సరఫరా లేకపోవడంతో విద్యుత్ నియంత్రికుల వద్దకు వెళ్ళగా, ప్రధాన ఫీజు ఎగిరిపోవడంతో దానిని వేయడానికి ప్రయత్నించారు. అంతలో విద్యుత్తు సరఫరా జరిగి అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. అంతకుమునుపే తోట వద్దకు తన మిత్రులను రావాలని ఫోన్ ద్వారా సమాచారం చెప్పడంతో, ఈ మేరకు వారు పొలం వద్దకు చేరుకున్నారు. విగత జీవిగా పడి ఉన్న ప్రసాద్ చూసి కుటుంబ సభ్యులు గ్రామస్తులకు విషయాన్ని తెలిపారు. ఇదే విషయాన్ని పోలీసులకు, విద్యుత్ శాఖ సిబ్బందికి తెలియజేశారు. సంఘటన స్థలానికి ఏఎస్ఐ ప్రసాద్ చేరుకొని మృతదేహాన్ని పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తమై తరలించారు. మృతునికి భార్య చంద్రకళ, కుమార్తెలు హర్షిత తేజస్వినిలు ఉన్నారు. కుటుంబంలోని పెద్దదిక్కు కోల్పోవడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నయి, పుట్టపర్తి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు

-వైద్యాధికారి డాక్టర్ ఎల్లప్ప

గుత్తి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



వైద్యాధికారి మాట్లాడుతున్న దృశ్యం

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని వైద్యాధికారి డాక్టర్ ఎల్లప్ప పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామని, నిరంతరం వైద్యసేవలు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు రేణుక ,రేవతి, మల్లికార్జున, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గేట్స్‌లో ఉచితంగా పాలిసెట్ కోచింగ్

గుత్తి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



వక్తలు మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి సమీపంలోని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల సౌకర్యార్థం ఉచితంగా పాలిసెట్ కోచింగ్‌ను నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ వికె పద్మావతి తెలిపారు. పాలిసెట్ డిప్లమా కోర్సులో ప్రవేశం కొరకు విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తామన్నారు. ఆసక్తిగల వారు 8333987201కు సంప్రదించి తమ పేరు నమోదు చేసుకోవాలన్నారు. విద్యార్థులకు ఉచితంగా బస్సు సౌకర్యం కలిగిస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ నరసింహులు, ఏఓ ఇంతియాజ్, హెచ్ఓడి డాక్టర్ ప్రియ, తదితరులు పాల్గొన్నారు.

## పన్ను చెల్లింపు దారులకు తప్పని ఇక్కట్లు

గుంతకల్లు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



పన్నులు చెల్లించడానికి బారులు తీరిన ప్రజలు

ఆస్తి పన్ను చెల్లించడానికి మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన జనాలకు ఇక్కట్లు తప్పలేదు. 2025 -26 సంవత్సరానికి సంబంధించిన ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులు ఈ నెల 30లోగా ఏకకాలంలో చెల్లించిన వారికి ప్రభుత్వం 5 శాతం రాయితీ ప్రకటించింది. దీంతో సోమవారం కౌంటర్ల వద్ద జనాలు బారులు తీరారు. కొంతమంది మహిళలు చిన్నపిల్లలను సైతం తీసుకుని రావడం జరిగింది. అయితే సర్వర్ పనిచేయక కొంతమంది ఉదయం నుండి సాయంత్రం వరకు వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. అంతేకాకుండా మున్సిపల్ అధికారులు తాగడానికి మంచినీళ్లు, నీడ కోసం ఒక టెంటు కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో పన్ను చెల్లించడానికి వచ్చినవారు అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మరి ఇంత నిర్లక్ష్య ధోరణి పనికిరాదని అసహనం వ్యక్తం చేశారు. ఇకనుండి అయినా అధికారులు పన్ను చెల్లింపుదారులకు కనీస వసతులు కల్పించాలని వారు కోరారు.

## మంత్రి తాడిమర్రి పర్యటన విజయవంతం చేయండి:

కన్వీనర్ దేవర రామ్మోహన్

తాడిమర్రి ఏప్రిల్ 7 (ప్రభాతవార్త)



బిజెపి మండల కన్వీనర్ దేవర రామ్మోహన్

నేడు తాడిమర్రి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మెగా వైద్య శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య విద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించనున్నారు అని ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున హాజరై వైద్య పరీక్షలు చేయించుకోవాలని మండల కన్వీనర్ రామ్మోహన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైద్య శిబిరం నందు నిర్వహించి పరీక్షలు రక్తపోటు, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్,గర్భాశయ క్యాన్సర్, అవసరమైన రక్తము మరియు మూత్ర పరీక్షలు చేయబడతాయి అని. ఈ వైద్య పరీక్షలు నిపుణులైన వైద్య బృందంతో చేయబడును అలాగే ఉచిత మందులు మరియు చికిత్స ఇవ్వబడును. కావున మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు డాక్టర్లు అందుబాటులో ఉంటారని తెలియజేయడం జరిగింది.

## వైభవంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి జన్మదిన వేడుకలు

అమరాపురం ఏప్రిల్ 7 ప్రభాతవార్త



హేమావతిలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం



అమరాపురంలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురంలో మాజీ ఎమ్మెల్సీ మడకశిర నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి జన్మదిన వేడుకల సందర్భంగా సోమవారం చోళమాంబదేవి దేవాలయం నందు విశేష పూజలను తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు నిర్వహించారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద బారీ కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మాజీ ఎమ్మెల్సీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గణేష్ మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, శివరుద్రప్ప, ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు జయకుమార్, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి అగ్రహారం నవీన్ కుమార్, మాజీ ఎంపీపీలు కృష్ణమూర్తి, రామిరెడ్డి, తమ్ముడేపల్లిపంచాయతీ కన్వీనర్ హనుమంతరాయ, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చంద్రశేఖర్ గుప్తా, మారుతి ప్రసాద్, దాదా పీర్, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు నాగరాజ్, ఆప్కో చైర్మన్ నాగోనపల్లి మంజునాథ్, నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మంజు తారక్ ,డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, కెంకెర తమ్మరాయప్ప, చెరువు సంఘం అధ్యక్షుడు గురు సిద్ధప్ప, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెన్నప్ప, ప్రభాకర్, సీతారాం, యువ నాయకుడు మంజు యాదవ్, పుల్లికుంట నాగరాజు, రాజు, ఎంపీటీసీ ఓంకార్ స్వామి, శివలింగప్ప, మాజీ సర్పంచ్ పాండురంగప్ప,యంజారప్ప, మాజీ ఎంపిటిసి చంద్రప్ప, నిరంజన్ తదితర నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా వీరాపురం నందు మాజీ ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను స్థానిక నాయకులు చన్నప్ప రఘు రమేష్ మాలప్ప తిప్పేస్వామి శివన్న తదితరులతోపాటు కార్యకర్తలు జరుపుతున్నారు. హేమవతి గ్రామంలో మాజీ ఎమ్మెల్సీ జన్మదిన వేడుకల సందర్భంగాహెంజేరు సిద్దేశ్వర స్వామి దేవాలయంలో విశేష పూజలు నిర్వహించి భారీఎత్తున నాయకులసమక్షంలో జన్మ దినవేడుకలను నిర్వహించారు. స్థానిక నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గణేష్ ,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయ కుమార్, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, యువ నాయకుడు మంజునాథ్ నాయకులు తిప్పజ ,కృష్ణమూర్తి, ఓంకార్ స్వామి, శివకుమార్, శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్, తిప్పేస్వామి,శివన్న, నింగే గౌడ్, ప్రకాష్ ,మాజీ ఎంపీపీ రామిరెడ్డి ,మహా లింగప్ప, ఫీల్డ్ అసిస్టెంట్లు గౌడ రంగప్ప చంద్రప్ప తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంఎల్సీ జన్మదిన వేడుకలు

గుడిబండ ఏప్రిల్ 7 ప్రభాతవార్త



జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి జన్మదిన వేడుకలను మండల తెదేపా నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గం అభివృద్ధికి మాజీ ఎంఎల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి నిరంతరం కృషి చేసారని, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ కార్యకర్తల శ్రేయస్సు కోసం పాటుపడ్డారని కొనియాడారు. తదనంతరం తెదేపా క్లస్టర్ ఇంచార్జ్ భీమరాజు ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, బాలేపల్లి రాజు, లాయర్ శివకుమార్, తెదేపా క్లస్టర్ ఇంచార్జ్ భీమరాజు, మాజీ సర్పంచ్ శ్రీనాథ్, రాజేంద్ర, వైస్ సర్పంచ్ నాగేంద్ర,జనార్ధన్,బాదిపల్లెప్ప,చిత్రశేఖర్, శ్రీకాంత్, మోహన్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండవ రోజు జూనియర్ అంతర్ జిల్లాల హాకీ టోర్నీ...!



అనకాపల్లివెస్ట్ గోదావరిజట్లు తలపడుతున్న దృశ్యం

ధర్మవరం, ఏప్రిల్ 7(ప్రభాతవార్త)

పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో 15వ జూనియర్ అంతర్ జిల్లాల హాకీ టోర్నీ సోమవారం రెండవ రోజు కొనసాగింది. ప్రకాశం అనంతపురం జట్లు తలపడగా 13 గోల్స్ తేడాతో అనం తపురంజట్టు విజయంసాదించింది. విశాఖపట్నం ఏలురుజట్లు తలపడగా 81 గోల్స్ తేడాతో విశాఖపట్నం గెలుపొందగా,కడప ఎన్టీఆర్ జట్లు తలపడగా 70గోల్స్ తేడాతో కడపజట్టు గెలుపొందింది. అన్నమయ్య గుంటూరుజట్లు తలపడగా 61 గోల్స్ తేడాతో తలపడగా60గోల్స్ తేడాతో అన్నమయ్య, అనకాపల్లి, అనకాపల్లివెస్ట్ గోదావరిజట్టు ఏలూరు శ్రీకాకుళంజట్లు తలపడగా02గోల్స్ తేడాతో శ్రీకాకుళంజట్టు, కాకినాడచిత్తూరు జట్లు తలపడగా 60గోల్స్ తేడాతో కాకినాడజట్టు, శ్రీసత్యసాయి బాపట్ల జట్లు తలపడగా 20గోల్స్ తేడాతో సత్యసాయిజట్టు, నంద్యాల అనంతపురం జట్టు తలపడగా 05గోల్స్ తేడాతో అనంతపురం జట్టు విజయంసాదించినట్టు నిర్వాహకులు తెలి పారు. ఈ కార్యక్రమంలో హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు చాణుక్యరాజు, కోశాధికారిథామస్ పీటర్, సత్యసాయిజిల్లా ప్రదానకార్యదర్శి బంధనాథం సూర్యప్రకాశ్, జిల్లా ఉపాధ్యక్షులుగౌరీప్రసాద్, ఉడుమలరామచంద్ర, ఊకారాఘవేంద్ర, మహమ్మద్నాం, జిల్లా కోశాధికారి అంజన్న, జిల్లా జాయింట్ సెక్రటరీ అరవింద్ గౌడ్, జిన్నేచందు, డైరెక్టర్లు మారుతిప్రసాద్, ఇర్షాద్, అమనుద్దీన్,కిరణ్, కోచ్ హస్సేన్ పాల్గొన్నారు.

## ప్రైవేటు విద్యా సంస్థల్లో ముందస్తు అడ్మిషన్లను అరికట్టాలి

గుంతకల్లు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్లను అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి అన్నారు. సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫీజు నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3,580 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వుంటే కేవలం 780 కోట్లు మాత్రమే చెల్లించి రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు. ముందస్తు అడ్మిషన్లకు పాల్పడితే ప్రైవేట్ విద్యా సంస్థలపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు రోహిత్, శివమణి, ఫర్హాన్, చిన్ని, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై సిఎంతో చర్చిస్తాం

- ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి




**తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చర్చిస్తామని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై సోమవారం తాడిపత్రి పట్టణంలోని ముస్లిం మైనార్టీ పెద్దలు, ముస్లిం యువత ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డిని ప్రత్యేకంగా కలిశారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన దీక్షా శిబిరం వద్దకు ర్యాలీగా వెళ్ళి వారి అర్జీని ఎమ్మెల్యే స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జె.సి మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు సవరణ బిల్లులో ఏవైనా లోటుపాట్లు వుంటే తప్పకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళతామని హామీ ఇచ్చారు. ముస్లిం సోదరులు ఇచ్చిన అర్జీని తక్షణం మెయిల్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు పంపుతామన్నారు. కూటమి ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధి కోసం కట్టుబడి వుందని అదే విధంగా తాడిపత్రిలోని ముస్లిం సమాజం గత 40 ఏళ్లుగా తమ కుటుంబానికి అండగా నిలిచిందని, ముస్లింల సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడు తోడు వుంటానని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి వారికి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## శ్రీరంగనాథస్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే జె.సి

**తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**



స్వామివారికి పట్టువస్త్రాలను తీసుకెళుతున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రి మండలం ఆలూరు కోనలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీరంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి సోమవారం స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ముందుగా ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే జె.సి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డికి స్వామివారి తీర్థప్రసాదాలను అందచేసి ఘనంగా సత్కరించి ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలూరు గ్రామ పెద్ద తిరుపాల్‌రెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది కాశీ, తదితరులు పాల్గొన్నారు.

## అనాధాశ్రమాలకు నిత్యావసరసరుకులు పంపిణీ



బియ్యం, బస్తాలు, పరుపులు అందచేసిన దృశ్యం

**తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

తాడిపత్రి మండలం ఆవులతిప్పాయపల్లి వద్ద వున్న శ్రీరమణ మహర్షి అనాధాశ్రమంతో పాటు తాడిపత్రి పట్టణంలోని పప్పూరు రోడ్డులో వున్న సౌభాగ్యసింధు అనాధాశ్రమానికి ఇన్ ఫినిటీ ఫిన్ కార్ప్ సొల్యూషన్ కంపెనీ ఆధ్వర్యంలో సోమవారం నిత్యావసరసరుకుల పంపిణీ చేశారు. కంపెనీ ఎండి శ్రీకాంత్‌రావల్కర్ ఆదేశాల మేరకు దాదాపు 1.03 లక్షల రూపాయల విలువైన బియ్యం ప్యాకెట్లు, పరుపులు, దుస్తులు, పుస్తకాలు, చెప్పులు, పెన్నులు పంపిణీ చేసినట్లు కంపెనీ ఏరియా మేనేజర్ కృష్ణ మామిల్ల తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు కంపెనీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఏరియా మేనేజర్ కృష్ణ మామిల్ల మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాగా చదువుకుని మీరు కూడా ఇతరులకు సహాయం చేయాలన్నారు. అలాగే ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పిల్లలకు తెలియచేశారు. అనంతరం ఇస్కాన్ టెంపుల్ నుండి వచ్చిన గోపిదేవిదాశి పిల్లలకు ఆధ్యాత్మిక సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఉద్యోగులు భాస్కర్, ఈశ్వర్‌రెడ్డి, బాబాఫకృద్దీన్, హాజీవలి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వెండిముఖ కవచాలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

**తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**



తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి సోమవారం వెండిముఖ కవచాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయ అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూలమాలలతో పాటు వెండిముఖ కవచంతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, కమిటీ సభ్యులు చంద్రమోహన్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## హుండీ లెక్కింపు



హుండీ మొత్తాన్ని లెక్కిస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయ కళ్యాణమండపం ఆవరణలో వెలసిన శ్రీశివకామేశ్వరి, శ్రీసీతారాముల ఆలయం హుండి లెక్కింపు కార్యక్రమాన్ని సోమవారం తాడిపత్రి బలిజ సంఘం మసూల్‌ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. హుండీ లెక్కింపులో 63 వేల రూపాయలు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో బలిజ సంఘం మసూల్‌ప్రసాద్, ఉల్లిగడ్డల మల్లేష్, చిక్కాల సుబ్రమణ్యం, రాగే సుదర్శన్, వేళ్ళబోయిన శ్రీనివాసులు, నోసం సుబ్బయ్య, పుల్లయ్య. తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ విజయయాత్ర బైకు ర్యాలీకి ఎమ్మెల్యే జె.సికి ఆహ్వానం



ఎమ్మెల్యే జె.సికి ఆహ్వానపత్రిక అందచేస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

హనుమద్ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 12వతేదీన తాడిపత్రి పట్టణంలో నిర్వహించనున్న హనుమాన్ విజయయాత్ర బైకు ర్యాలీకి రావాలని నిర్వాహకులు సోమవారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందచేసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చవ్వా రంగనాథరెడ్డి, మైదుకూరు ఆంజనేయులు, కృష్ణమోహన్, చెన్న రంగనాయకులు పాల్గొన్నారు.

## కరువు మండలంగా ప్రకటించండి

- ఎంపిపి భూమిరెడ్డి రాఘవరెడ్డి



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**పుట్లూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

పుట్లూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాని ఎంపిపి భూమిరెడ్డి రాఘవరెడ్డి సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శేషారెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్లూరు మండల వ్యాప్తంగా అధిక వర్షాలు కురిసి వాగులు వంకలు పొర్లితే తప్ప తాగు, సాగునీరు పుష్కలంగా లభించని దుస్థితి వుందన్నారు. ఒకవేళ చెరువులకు కుంటలకు నీరు అందిస్తే కొన్ని గ్రామాలకు మాత్రమే ఉపయోగం వుంటుందన్నారు. ఇలాంటి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోవడం బాధాకరమన్నారు. పుట్లూరు మండలంలో గత ఏడాది తాగునీరు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారన్నారు. దాదాపు 15 కిలోమీటర్ల దూరం నుండి నీటిని ట్యాంకర్ల ద్వారా అందించడం జరిగిందన్నారు. ఇక రైతులైతే పంట పొలాలను కాపాడుకునేందుకు వేలాది రూపాయలు ఖర్చు చేసి పంటలకు అరకొర నీటిని అందించి కాపాడుకోవడం జరిగిందన్నారు. ఈ విషయాలను మీడియా, పత్రికల ద్వారా కూడా తెలియచేయడం జరిగిందని అంతేకాకుండా అధికారులు కూడా ఈ గడ్డు పరిస్థితుల గురించి కూడా తెలుసుకోవడం జరిగిందన్నారు. పుట్లూరు మండలంలోని కరువు పరిస్థితిని గుర్తించి రైతులు ఆత్మహత్యలకు పాల్పడక ముందే ఈ పరిస్థితికి పరిష్కారం చూపి పుట్లూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ తహశీల్దార్ శేషారెడ్డికి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు భూమిరెడ్డి నాగార్జునరెడ్డి, ఆదినారాయణ, సర్పంచులు మహేశ్వర్‌రెడ్డి, రవిచంద్రారెడ్డి, ఓబులేసు, రైతులు నాగేశ్వరరెడ్డి, జి.శివారెడ్డి, జి.వెంకటేశ్వరరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కె.చౌరెడ్డి రమణారెడ్డి, శేషయ్య, శ్రీరామిరెడ్డి, కె.శివారెడ్డి, హరినాథ్‌రెడ్డి, మల్లికార్జున, నాగేశ్వరరావు, రామంజి, సుబ్బు, విశ్వనాథ్, రాఘవ, మల్లి, తదితర రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద అన్నదానం



భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**పుట్లూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 77 సోమవారాలుగా దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆలయం అభివృద్ధి చేయడానికి గాను ప్రతి సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్.ఓబులేసు, ఎంవి సుబ్బయ్య, మంగపట్నం నారాయణమ్మ, చిన్ననాగన్న, భారతీయ జనతాపార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసులరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## వలిమా వేడుకలో పాల్గొన్న రమేష్‌రెడ్డి



వేడుకలో పాల్గొన్న రమేష్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం జరిగిన వలిమా వేడకకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## చక్రభీమలింగేశ్వరునికి పంచామృతాభిషేకాలు

**పెద్దపప్పూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**



మండలంలోని చిన్నపప్పూరు గ్రామ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీచక్రభీమలింగేశ్వరస్వామికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అర్చకులు బాలుస్వామి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీఅశ్వత్థనారాయణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు అశ్వత్థానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.

ఏప్రిల్ 30లోగా పన్నులు చెల్లించి

## 5 శాతం రాయితీ పొందండి

-మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ

**తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబందించి పుర ప్రజలు ఇంటి పన్నులు, ఖాళీ జాగా పన్నులు ఈ నెల 30వతేదీలోపు చెల్లించి 5 శాతం రాయితీ పొందాలని మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ తెలిపారు. కావునా ఆస్తి పన్ను యజమానులు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగముచేసుకొని సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని మున్సిపల్ కమీషనర్ కోరారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణకు

## ఎంపి బికె పార్థసారధికి ఆహ్వానం



ఎంపి బికె పార్థసారధికి ఆహ్వానపత్రిక అందచేస్తున్న దృశ్యం

**ఆమడగూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

ఈ నెల 14వతేదీన అమడగూరులో ఏర్పాటు చేయనున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రావాలని అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్లంరాజు, నరసింహులు సోమవారం హిందూపురం ఎంపి బికె పార్థసారధికి ఆహ్వాన పత్రికను అందచేశారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్, డిఆర్‌డిఏ పిడి నరసయ్యకు ఆహ్వాన పత్రికలు అందచేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అమడగూరు మండలం అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ ఉపాధ్యక్షులు గంగాధర్, రామకృష్ణ, నంజప్ప, ఏ.రామాంజులు, మట్టమడుగు సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుస్తులు పంపిణీ

**అమడగూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**



దుస్తులు అందచేసిన దృశ్యం

శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని మండలంలోని గాజులపల్లి వద్ద వున్న శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు కదిరికి చెందిన బజాజ్ ఫైనాన్స్ ఉద్యోగి జగదీష్ దుస్తులు పంపిణీ చేశారు. అదేవిధంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ ఆశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతి సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఆశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతి మాట్లాడుతూ జగదీష్ గత రెండు సంవత్సరాలుగా ఆశ్రమానికి తనవంతు సహాయ సహకారాలు అందచేస్తున్నారన్నారు. అలాగే మీ సహాయం ఎల్లవేళలా ఆశ్రమానికి వుండాలని ఆమె మనస్ఫూర్తిగా కోరారు.

## జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం



మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు

**అమడగూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

అమడగూరు మండలం శీతిరెడ్డిపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం (2025-2026) ప్రవేశానికి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు వ్రాసిన విద్యార్థులు వారి హాల్ టికెట్ నెంబర్‌తోనే అడ్మిషన్ పొందవచ్చన్నారు. కళాశాలలో ఎంపిసి, బైపిసి, సిఇసి, హెచ్ఇసి గ్రూపులు వున్నాయన్నారు. సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు, స్టడీ మెటీరియల్, ప్రాక్టికల్ రికార్డులను అందచేస్తున్నామన్నారు. కళాశాలలో డిజిటల్ క్లాసులతో పాటు అన్ని సౌకర్యాలు విద్యార్థులకు ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఆసక్తిగల విద్యార్థులు అడ్మిషన్లు పొందాలని ఆయన తెలియచేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు రఘునాథరెడ్డి, గంగన్న, యల్లప్ప, షానవాజ్, సూర్యప్రకాష్, జయరామ్ నాయక్, సుధాకర్‌లు విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్ళి అడ్మిషన్ల గురించి వివరిస్తూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని వారు తెలియచేశారు.

## కందుకూరు గ్రామంను పరిశుభ్రంగా ఉంచాలి

ఈ ఓ ఆర్ డి వెంకట నాయుడు



కందుకూరు లో చెత్త సేకరణను పరిశీలిస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 07 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం కందుకూరు గ్రామంను పరిశుభ్రంగా ఉంచాలని ఈ ఓ ఆర్ డి వెంకట నాయుడు, పంచాయతీ కార్యదర్శి కి, కార్మికులకు తెలిపారు. సోమవారం కందుకూరు పంచాయతీ లో ని ప్రజల నుంచి కార్మికులు చెత్త సేకరణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పరిసరాలు పరిశుభ్రత సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకొని ఎప్పటికప్పుడు గ్రామంలోని వీధులు శుభ్రం చేసి, ప్రజల నుంచి చెత్త సేకరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఈ ఓ ఆర్ డి వెంకట నాయుడు, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున కి, పంచాయతీ కార్మికులకు తెలియజేశారు. అదేవిధంగా గ్రామపంచాయతీ లో ఎప్పటికప్పుడు డ్రైనేజీ కాలువులు, వీధులు శుభ్రం చేస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. అనంతరం గ్రామంలోని చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని తనిఖీ చేసి అందులో తయారయ్యే ఎరువును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించనున్న ఎమ్మెల్యే

**అమడగూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని వ్యవసాయ కేంద్ర కార్యాలయంలో మహిళలకు కుట్టుశిక్షణ కేంద్రాన్ని మంగళవారం పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు ప్రారంభిస్తున్నట్లు టిడిపి మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సింహవాహనంపై శ్రీరంగనాథుడు

**తాడిపత్రిరూరల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

మండలంలోని ఆలూరులో వెలసిన శ్రీరంగనాథస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి సింహవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుని పూజల్లో పాల్గొన్నారు. రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి ఉత్సవ విగ్రహాలను వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి సింహవాహనంపై ఆలూరు గ్రామంలోని వీధుల్లో మేళతాళాల నడుమ అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలూరు గ్రామపెద్ద తిరుపాల్‌రెడ్డి, ఆలయ సిబ్బంది కాశీ, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## వాల్మీకులకు ఇచ్చిన మాటను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

- బోయ సంఘం అధ్యక్షులు కనుమ ప్రభాకర్

**ముదిగుబ్బ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**



కనుమ ప్రభాకర్

ఎన్నికల ముందు వాల్మీకులకు ఇచ్చిన మాటను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలని వాల్మీకి మహర్షి బోయ సంఘం అధ్యక్షులు కనుమ ప్రభాకర్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు వాల్మీకులను ఎస్‌టిలుగా పరిగణిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాల్మీకులను మోసం చేసిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నమ్మి రాష్ట్రంలోని బోయలందరూ కూటమి ప్రభుత్వానికి అండగా నిలబడ్డారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చే విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు మాటతప్పుతూ ఈ అంశం రాష్ట్ర పరిధిలో లేదని కేంద్ర పరిధిలో వుందంటూ మాటలు మారుస్తూ వాల్మీకులను దగా చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో వాల్మీకులు ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడి వున్నారన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు మేము అధికారంలోకి వస్తే వాల్మీకులను రిజర్వేషన్ల అంశంలో ప్రాంతీయ వివక్ష తొలగించి వారిని గిరిజన తెగల జాబితాలోకి చేరుస్తామని తప్పుడు హామీలు ఇచ్చి బోయలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారే తప్పా అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తున్నా రిజర్వేషన్ల విషయంలో ఎటువంటి చర్యలు తీసుకోలేదని కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు. 2019లో సాక్ష్యాత్తు దేశ ప్రధాని కర్నూల్ జిల్లా పర్యటనలో వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం వాల్మీకులను మోసం చేసినట్టేనన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రిజర్వేషన్ల ప్రక్రియ కొనసాగించాలని కనుమ ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## స్వచ్ఛత... ఎక్కడ..?

- ఓబుళరెడ్డిపల్లిలో ఏరులై పారుతున్న మురుగునీరు
- మురుగు నీరుతో వ్యాదులు ప్రబలే ప్రమాదం
- పట్టించుకోని పాలకులు,అధికారులు

**తలుపుల,ఏప్రిల్07,ప్రభాతవార్త:**



ఓబుళరెడ్డిపల్లిలో రచ్చబండ వద్ద పారుతున్న మురుగునీరు

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ బారత్,స్వచ్ఛతే-సేవ కార్యక్రమాల పేరుతో పారిశుద్యపై ఎంతో నిధులు ఖర్చు చేస్తూ స్వచ్ఛత వైపు తీసుకెళ్తుంటే అధికారలు.పాలకుల నిర్లక్ష్యంతో గ్రామీణ ప్రాంతాలలో మాత్రం అందుకు విరుద్ధంగా ఏరులై పారుతున్న మురుగునీరు. చెత్తా, చెదారంతో అంటురోగాలు ప్రభలుతాయని ప్రజలు భయపడుతున్నారు. మండలపరిదిలోని ఓబుళరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ నడబొడ్డు రచ్చబండ వద్ద కొళాయిల నీరు,దానికి తోడు మురుగునీరు పారుతుండటంతో, అటుగా వెళ్ళే పాదచారులు, వాహన దారులు ఇబ్బందులకు గురవుతున్నారు.గ్రామ ప్రజలు రచ్చబండపై కూర్చోవాలంటేనే భయపడుతున్నారు.ఆ మురుగునీరు మీద పడుతుందనే భయంతో రచ్చబండపై కూర్చోవడం మానేస్తున్నారు.గ్రామంలో కొళాయిల లీకేజి వలన అను నిత్యం నీరు రోడ్లపై పారుతోంది.గ్రామ పంచాయితీలలో అధికారులు భద్రతా చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.అధికారులు,పాలకులు స్పందించి పారిశుద్ద్యంపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

పాస్టర్ ప్రవీణ్ మృతిపై

## బళ్లారిలో క్రైస్తవ సోదరుల ప్రతిఘటన



బళ్లారిలో క్రైస్తవుల ర్యాలీ దృశ్యం

**బళ్లారి, ఏప్రిల్07, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్‌లో పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతిపై న్యాయవిచారణ జరపాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది క్రైస్తవ సోదరులు నగరంలో ప్రతిఘటన ప్రదర్శన చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడుకు రాసిన వినతి పత్రాన్ని బళ్లారి ఏడీసీ మహమ్మద్‌జుబేరాకు అందజేశారు. గత మార్చి 24వ తేదీన రాత్రి తన మోటార్ బైకుపై వెళ్తుండగా కొవ్వూరు వద్ద మృతిచెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతితో క్రైస్తవ సోదరులను దు:ఖ సాగరంలో ముంచెత్తిందని, ఇప్పటివరకు పోలీసులు పోస్టుమార్టం రిపోర్టును బహిరంగపరచలేదని ప్రదర్శనకారులు ఆరోపించారు. ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర దర్యాప్తు జరిపి న్యాయం కల్పించాలని, ప్రవీణ్ కుటుంబానికి రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ప్రతిఘటనకు నేతృత్వం వహించిన క్రిష్టోఫర్, టి.విజయ్‌కుమార్, డేనియల్, మురుగేష్, కమల్‌రాజ్, డి.ఆర్.సతీష్, వెంకటరావులతో పాటు క్రిస్టియన్ సంఘసంస్థలకు చెందిన వందలాది మంది ప్రతినిధులు పాల్గొని డిమాండ్ చేశారు.

## భక్తి శ్రద్ధలతో యోగి వేమన కుంభం ఉత్సవాలు

**నల్లచెరువు ఏప్రిల్ 7 ప్రభాత వార్త**



ప్రత్యేక అలంకరణలో ఏగువేమన కుంభం, యోగి వేమన మూలవిరాట్

నల్లచెరువు మండల కేంద్రంలోని శ్రీ యోగి వేమన దేవాలయం నందు యోగి వేమన స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం తెల్లవారుజామున స్వామి వారి కుంభ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు నిర్వహించారు. సోమవారం వేకువజామునే ఉడికిన జొన్నలు రాసి పోసి ప్రత్యేక పూజలు అలంకరణలు చేసి బలి పశువును కుంభం కార్యక్రమానికి సమర్పించారు. ఈ కుబం కార్యక్రమానికి వేలాది భక్తులు తరలివచ్చి కుంభం తీసుకుని పోవడానికి యువకులు పెద్దలు పెద్ద సంఖ్యలు పోటీ పడ్డారు కుంభం తీసుకుని పోయి ఇంటిలో ఆరుబయట వాటికి పశువులుకు పచ్చని పంట పొలాల్లో చల్లుకుంటే పశువులు పాడి పంటలు చీడ పీడలు పంటకు హాని జరగకుండా ఇక్కడ ప్రజలు గట్టి నమ్మకంతో చల్లుకుంటారు పూర్వం ఆ నవా ఇ తి. ప్రకారం మనుషులు గ్రామంలో ఎవరికైనా కడుపునొప్పి వచ్చినప్పుడు కూడా కుంభము జొన్నలు తింటే మేలు అవుతుందని ఒక నమ్మకంతో కుంభం జొన్నలు ప్రతి ఒక్కరి తీసుకెళ్తారని నల్లచెరువు మండల ప్రజలుకు అర్చకులుకు తెలియజేశారు. అదేవిధంగా భక్తులు కుంభం యంత్రాలు కూడా తీసుకెళ్లి ధరించి ఉంటారని వారం రోజుల్లో పాటు జరిగే బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రతి రోజు స్వామి చిత్రపటం ఊరేగింపు తో పాటు వచ్చిన భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాలు సామృతక కార్యక్రమాలు చెక్కభజనలు కోలాటాలు కచేరీలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఉత్సవాలు నిర్వహిస్తారని ఆలయ అభివృద్ధి కమిటీ తెలియజేశారు.



విద్యుత్ దీపాలతో యోగి వేమన దేవాలయం

